ఇద్దరు చిన్నారుల అదృశ్యం


కేపీహెచ్‌బీలో అదృశ్యమైన చిన్నారులు

హైదర్‌నగర్, ఏప్రిల్11 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు చిన్నారులు అదృశ్యమయ్యారు. కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురంకు చెందిన ఆనంద్‌నాయక్, భార్య చిట్టిబాయితో కలిసి బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి కేపీహెచ్‌బీ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరి సంతానం గణేష్‌నాయక్(13), రాకేష్‌నాయక్(10) పాఠశాలలకు సెలవులు కావడంతో ఇంటివద్దే ఉంటున్నారు. గురువారం తమ ఇంటి సమీపంలోని గుడికివెళ్లిన గణేష్, రాకేష్ అక్కడ డబ్బులు దొంగిలించారు. దేవాలయం సిబ్బంది వారిని పట్టుకుని తల్లి చిట్టి బాయికి సమాచారం అందించారు. ఆమె అక్కడకు చేరుకుని పిల్లలను ఇంటికి తీసుకువెళ్లింది. అనంతరం ఆడుకోవడానికి బయటకు వెళ్లిన గణేష్, రాకేష్‌లు రాత్రి వరకు ఇంటికి రాలేదు. తల్లి చుట్టుపక్క పరిసర ప్రాంతాల్లో వెతికినా పిల్లల ఆచూకీ లభించకపోవడంతో కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

'ప్రజాభవన్' ఆదేశాలతో అనుమతిలేని హాస్టల్ సీజ్



అనుమతిలేని హాస్టల్‌ను సీజ్ చేస్తున్న అధికారులు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నెం.3లోని గల్లీలో ఈడబ్ల్యూఎస్ ప్లాట్ నెం.872లో ఎటువంటి అనుమతులు లేకుండా ఎల్వీఆర్ బాయ్స్ హాస్టల్ నిర్వహిస్తున్నారు. గత ఆరు నెలలుగా ఈడబ్ల్యూఎస్ ఇంటి ఓనర్లు తమ ప్రాంతంలో ఏర్పాటు చేయకుండా అడ్డుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులపై ఒత్తిడి తేవడమే కాకుండా హాస్టల్ ముందు నిరసన చేపట్టారు. సదరు భవన నిర్మాణాల వద్ద జీహెచ్ఎంసీ అధికారులు ఆమ్యామ్యాలకు తలొగ్గి వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు, దీంతో ఈ ఏడాది మార్చిలో బేగంపేటలోని ప్రజాభవన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. దీంతో సదరు ఫిర్యాదులోని హాస్టల్స్‌పై చర్యలకు జోనల్ కార్యాలయానికి రిఫర్ చేశారు. దీంతో తప్పని పరిస్థితుల్లో వెంటనే కొత్తగా ఏర్పాటు చేసిన ఎల్వీఆర్ హాస్టల్‌కు నోటీసు ఇచ్చారు. మరోసారి ఏప్రిల్ 8న రెండవ నోటీస్ ఇచ్చి 11 లోగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. సదరు హాస్టల్ నిర్వాహకులనుంచి స్పందన రాకపోవటంతో శుక్రవారం మూసాపేట్ సర్కిల్ ఏఎంఓహెచ్ డా.కార్తిక్ దాన్ని సీజ్ చేశారు. ఈ క్రమంలో అధికారులపై హాస్టల్ నిర్వాహకులు తమకు అనుమతి ఉందని, సీజ్ చేసే అధికారం లేదని వాగ్వాదానికి దిగారు. లైసెన్సు చూపమని అడిగితే రూ.30కు ఆన్‌లైన్ ట్రేడ్ లైసెన్సు పొంది చూపించేసరికి అధికారులు విస్తుపోయారు. వాస్తవానికి ట్రేడ్ లైసెన్స్ రూ.11,400 గ్రీన్ ట్యాక్స్ రూ.1000 చెల్లించాల్సి ఉన్నా, ఆన్‌లైన్‌లో ఇది ఎలా సాధ్యపడిందో సస్పెన్స్‌గా ఉంది.

పనిచేసే ప్రాంతాల్లో
కార్మికులు భద్రతా ప్రమాణాలు పాటించాలి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ భవన నిర్మాణ కార్మికుల సంఘం, ఏషియన్ పెయింట్స్ బ్యూటిఫుల్ హోమ్స్ అకాడమి సంయుక్త ఆధ్వర్యంలో పెయింటింగ్ కార్మికులకు నాలుగు రోజులపాటు శిక్షణ ఇచ్చారు. పనిచేసే ప్రాంతాల్లో పెయింటింగ్ కార్మికులు భద్రతా ప్రమాణాలు పాటించాలని శిక్షణా నిపుణులు చంద్రశేఖర్, గణేష్ అన్నారు. వ్యక్తిగతంగా తమ భార్య, పిల్లలను దృష్టిలో పెట్టుకొని పనిచేసే ప్రాంతాల్లో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ పెయింటింగ్ పనులు చేసుకోవాలన్నారు. ఈ శిక్షణ పొందిన వారు బహుళ అంతస్తు భవనాలు, పేరు గాంచిన పెద్ద పెద్ద సంస్థలు నిర్మించే హైరైజ్డ్ బిల్డింగ్స్‌లో పెయింటింగ్స్ వేసేందుకు అర్హత సాధించారని ఆ సంఘం నాయకులు శ్రీకాంత్, సలీం తెలిపారు. ఇటువంటి శిక్షణా తరగతుల వల్ల కార్మికులకు ఉపాధి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పాదచారుల భద్రతకు ప్రాధాన్యత

హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రోడ్లపై నిత్యం నడిచే పాదచారుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ కెపీహెచ్‌బీ కాలనీ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, జాయింట్ ట్రాఫిక్ సీపీ గజరావు భూపాల్ ఆదేశాల మేరకు ఫుట్‌పాత్‌లు పాదచారులకు అనుకూలంగా ఉండేలా కేపీహెచ్‌బీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళలు, వృద్ధుల సౌకర్యార్థం మెట్లు కట్టించి నో పార్కింగ్ బోర్డులను ఏర్పాటు చేశారు. ప్రధాన రహదారి వెంబడి ఉన్న ఫుట్‌పాత్‌లపె ఎలాంటి ఆక్రమణలు లేకుండా చర్యలు చేపట్టామని కెపీహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జానయ్య తెలిపారు.

బుల్లెట్ చోరీ

అల్లాపూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): బుల్లెట్ చోరీ చేసిన సంఘటన అల్లాపూర్ డివిజన్ పరిధిలోని పర్వత్ నగర్‌లో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన కొనడ దుర్గారావు కుటుంబంతో కలిసి అల్లాపూర్ డివిజన్ పర్వత్ నగర్‌లో నివాసముంటున్నారు. ఎనిమిది నెలల క్రితం తన కుమారుడు గౌరీ శంకర్‌కు బుల్లెట్ కొనిచ్చారు. రోజూలాగే గడిచిన బుధవారం కూడా ఇంటి ఎదుట పార్కింగ్ చేశాడు. మరుసటి రోజు తెల్లవారుజాము ఐదు గంటలకు చూస్తే వాహనం కనిపించడం లేదు. చుట్టుపక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించలేదు. అయితే సీసీ ఫుటేజీని పరిశీలిస్తే కొంతమంది యువకులు బుల్లెట్ ఎత్తుకెళ్తుండాన్ని గుర్తించారు. ఆ మేరకు చోరీపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకొని వారు దర్యాప్తు చేస్తున్నారు.

బీజేపీ నేతలకు బుద్ధి చెప్పేందుకే జైబాపు, జైభీం

ఫతేనగర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న కొంత మంది బీజేపీ నేతలకు బుద్ధిచెప్పి వారి కండ్లు తెరిపించేందుకే జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని జైబాపు, జైభీం, జై సంవిధాన్ కార్యక్రమ ఇన్‌చార్జి ఉజ్మాషకీర అన్నారు. శుక్రవారం ఏఐసీసీ పిలుపు మేరకు ఫతేనగర్ డివిజన్‌లో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, డివిజన్ పార్టీ నాయకులతో కలిసి జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ప్రొటోకాల్ కమిటీ కార్యదర్శి సూరజ్ తివారి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యంగా తవ్వకాలు..!

- అభివృద్ధి పేరుతో రోడ్లను తవ్వి వదిలేస్తున్నారు
- గతుకుల రోడ్లపై వాహన దారులకు తప్పని తిప్పలు
- అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు


డీమార్ట్‌కు వెళ్లే మూలమలుపులో అధ్వానంగా రోడ్డు


నెక్సస్ మాల్ ఎదురుగా గ్యాస్ పైపులైన్ కోసం తవ్విన రోడ్డు

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధి పనుల పేరుతో అధికారులు ప్రజలకు నరకం చూపిస్తున్నారు. పైపులైన్ గ్యాస్ సరఫరా కోసం బీజీఎల్ రోడ్డును అరకిలోమీటర మేర తవ్వేసి లైన్ వేసుకున్నారు. భాగ్యనగర్ గ్యాస్ వారు అయితే కనీసం ప్యాచ్‌వర్క్ వేయడానికి కూడా ముందుకు రావడం లేదు. దీంతో మూడు నెలలుగా ఆ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్నీ కావు.

జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం

కేపీహెచ్‌బీ నెక్సస్ మాల్ చౌరస్తాలోని రాజీవ్ గాంధీ చౌరస్తా నుంచి ఐదోఫేజ్‌లోని డీమార్ట్ వరకు సుమారు అరకిలోమీటరు దూరం ఉంటుంది. గత ఏడాది చివర్లో అనుమతి తెచ్చుకొని భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్ వారు ఉన్న ఇరవై అడుగుల రోడ్డులో సగం మేర తవ్వేసి పైప్‌లైన్ వేశారు. కానీ ఆ మార్గాన్ని పూర్తిస్థాయిలో నిర్మించాల్సిన బాధ్యత బీజీఎల్‌దే. జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆ మార్గం పునరుద్ధరణ గురించి పట్టించుకున్న వారే కరువయ్యారు. భాగ్యనగర్ గ్యాస్ ఏజెన్సీపై చర్యలు తీసుకోకుండా జాప్యం చేయడంపై ఉన్న అంతర్యం ఏమిటి? ఆ మార్గంలో ఉదయం, సాయంత్రం పాఠశాలలు, కళాశాలలు, డీమార్ట్‌కు వచ్చే వారితో నిత్యం రద్దీగా ఉంటుంది.

ప్రస్తుతం మూడు నెలలుగా ఆ రోడ్డులో రాకపోకలు సాగించే వారి ఒళ్లు గుళ్ల అవడంతో పాటు వాహనాలు దెబ్బతింటున్నాయి. డీమార్ట్ నుంచి లోధా వరకు రోడ్డు తవ్వే యోచనలోనే సంబంధిత గ్యాస్ ఏజెన్సీ కాంట్రాక్టర్ నిమగ్నమై ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతీ చిన్నపనికి తాము పని చేస్తూ పోతే తమ పనులు ఎప్పుడు పూర్తవుతాయని జీహెచ్ఎంసీ అధికారుల్నే వారు ప్రశ్నిస్తున్నారట. గట్టిగా ఎదురొడ్డి అడ్డుకుందామా? ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్దామా అనే ఆలోచనలో ఇక్కడి జీహెచ్ఎంసీ, ఇంజనీరింగ్ అధికారులు ఎటూ తేల్చుకోలేని పరిస్థితిలో ఉన్నారట. దీంతో సదరు ఏజెన్సీ అధికారులతో మాట్లాడటమా? లేక మౌనంగా ఉంటే వారి పని వారు చేసుకొని పోతారని కూడా చర్చించుకుంటున్నారని తెలిసింది. ఇప్పటికే మూడు నెలలయినా కనీసం ప్యాచ్ వర్క్ కూడా లేకుండా నరకం చూపిస్తున్న సదరు ఏజెన్సీ మౌనంగా ఉంటే మరో పనితో ఇంకో కిలోమీటరు వరకు వాహన దారులకు స్థానిక అధికారుల మౌనం ఇబ్బందులు పెట్టనుంది. ఉన్నతాధికారులకు నివేదించి గట్టిగా సమాధానం చెప్పకపోతే మరి కొన్ని నెలల పాటు కష్టాలు తప్పవు. అయినా కాంట్రాక్ట్‌కు ఇచ్చిన గడువులోగా పనిచేసుకోకపోతే తప్పు ఎవరిది ? అవసరం అయితే దాన్ని పొడిగించుకోవడం, చేసిన పని ప్రాంతంలో రోడ్డు పునర్నిర్మాణం చేయకుండా ముందుకు వెళ్లడానికి అధికారులు అవకాశం కల్పిస్తారా? అడ్డుకుంటారా అన్నది తెలియాల్సి ఉంది.

ప్యాచ్ వర్క్ ఏంటి?

ఏదైనా ఒక చోట రోడ్డు ధ్వంసం అయితే అక్కడ ప్యాచ్‌వర్క్ చేయడం ఆనవాయితీగా వస్తోంది. ప్రస్తుతం డీమార్ట్ ఇక బీజీఎల్ వారు కూడా రూ.5-6 లక్షలతో ప్యాచ్‌వర్క్ చేసి చేతులు దులుపుకునే ఆలోచనలో ఉన్నారట. అర కిలోమీటరు మేర రోడ్డును తవ్వేసి ప్రస్తుతం బీటీ రోడ్డు ఉండగా.. పనులు జరిగిన ప్రదేశంలో సీసీ వేయడం ఎంత వరకు సమంజసం. ఆ మార్గంలో తారును తొలగించి రోడ్డు వేస్తే తప్ప సమస్యకు పరిష్కారం కాదు.

డీమార్ట్ ముందు రోడ్డు దుస్థితి ఇలా→



రోడ్డు వేయకపోతే పనులు జరగనివ్వం

భాగ్యనగర్ గ్యాస్ అన్ని అనుమతుల మేరకు వచ్చినా సకాలంలో పైపులైను వేయలేకపోయారు. దీంతో రాజీవ్‌గాంధీ చౌరస్తా నుంచి డీమార్ట్ వరకు రోడ్డు వేస్తేనే తర్వాత పైపులైన్ కోసం పనులు చేసుకోనిస్తాం. సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడాం. త్వరలోనే ప్రస్తుతం పైపులైన్ వేసే వరకు రోడ్డు వేసి ఆ తర్వాత డీమార్ట్ నుంచి లోధా బెలీజా వరకు పనులు ప్రారంభించుకుంటామని చెప్పారు. పనుల్లో జాప్యం చేస్తే ఉన్నతాధికారులకు నివేదించి జరిమానా విధించే ఆలోచనలో కూడా ఉన్నాం.

\- సాయిప్రసాద్, ఏఈఈ, కేపీహెచ్‌బీ డివిజన్, మూసాపేట్ సర్కిల్

నాలా పనుల పరిశీలన

- వి.రామారావునగర్ వాసులకు ఊరట
- త్వరలో షరిష్కారం కానున్న నాలా సమస్య


రామారావు నగర్‌లో నాలా పనులను పరిశీలిస్తున్న సబీహా బేగం

అల్లాపూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): లోతట్టు ప్రాంతమైన వి.రామారావు నగర్‌లో ఏళ్ల తరబడి నాలా సమస్యతో ప్రజలు సతమతం అవుతుండేవారని, త్వరలో పూర్తిస్థాయిలో పరిష్కారం కానుందని అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం తెలిపారు. ఈ ప్రాంతంలో చేపడుతున్న ఓపెన్ నాలాను పనులను శుక్రవారం పరిశీలించారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో మంజూరైన రూ.కోటి 30 లక్షలతో నాలా విస్తరణ పనులు కొనసాగుతున్నాయన్నారు. లోతట్టు ప్రాంతం అయిన వి.రామారావు నగర్‌లో నివసిస్తున్న ప్రజలు ఏళ్ల తరబడి సమస్యతో సతమతమయ్యారన్నారు. ఈ మేరకు ఇది పరిష్కారం అవుతుందన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూనే వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు, కంట్రాక్టర్లకు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కూకట్‌పల్లి పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు నాగుల సత్యం, వెంకటయ్య యాదవ్, ఆవుల సంజీవ, ముఖ్తార్, సాంబశివ, సత్యనారాయణ, కరుణాకర్, యోగిరాజ్ పాల్గొన్నారు.

త్వరగా పనులు పూర్తిచేయాలి


భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైను నిర్మాణ పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో నివాసాలు పెరిగి డ్రైనేజీ వ్యవస్థ సరిపోకపోవడంతో నూతన డ్రైనేజీ లైను పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మారేళ్ల శ్రీనివాస్, జి.వి.రవి, పోశెట్టిగౌడ్, నాగేష్‌గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సున్నం చెరువును సుందరీకరించండి

- అప్రోచ్ రోడ్లపై హైడ్రా కమిషనర్‌తో చర్చ


రంగనాథ్‌తో గాయత్రీ నగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు

అల్లాపూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): డివిజన్ పరిధిలోని సున్నం చెరువు సుందరీకరణ తో పాటు తమ కాలనీ, ప్రాంతాలకు అప్రోచ్ రోడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టాలని గాయత్రీనగర్ సంక్షేమ సంఘం ప్రతినిధులు కోరారు. శుక్రవారం సాయంత్రం ఈ అంశాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో చర్చించారు. గాయత్రి నగర్ నుంచి హైటెక్ సిటీ వరకు రహదారి చేపట్టాలని ప్రతిపాదించారు. స్పందించిన హైడ్రా కమిషనర్ ఓ వారంలో బృందాన్ని పరిశీలనకు పంపుతామని చెప్పినట్లు పేర్కొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రధాని మోదీ సారథ్యంలో దేశం ముందుకు దూసుకుపోతోందని బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం కూకట్‌పల్లి బూత్‌నంబర్ 7లో పార్టీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీజేపీ సత్తాచాటుతుందన్నారు. పేద ప్రజల గుండెల్లో బీజేపీ ప్రత్యేకస్థానం సంపాదించుకుందన్నారు. దేశ ప్రజల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందన్నారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు సూర్యారావు, ఓబీసీ మోర్చా నాయకుడు శ్రీనివాసగౌడ్, నాగరాజు, శంకర్‌రెడ్డి, రాఘవేందర్, రమణారెడ్డి, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.


కూకట్‌పల్లిలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో రాజేశ్వర్‌రావు

ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి


హస్మత్‌పేట చెరువు కట్ట వద్ద జ్యోతిరావు పూలే చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావుతో కార్పొరేటర్ నర్సింహ్మాయాదవ్, బీఆర్ఎస్ నేతలు

కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీకాలనీ, హైదర్‌నగర్, ఓల్డుబోయినపల్లి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయం, కూకట్‌పల్లి కోర్టు, జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూలే చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు.


పూలేకు నివాళులర్పిస్తున్న మూసాపేట కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్


వివేకానందనగర్ రిక్షాపుల్లర్స్ కాలనీలో పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి


జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో జేసీ శంకర్, తదితరులు


కూకట్‌పల్లి కోర్టులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్ది గోవర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు


వీవీనగర్ ఆర్‌పీ కాలనీలో పూలే విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు వంశీరెడ్డి


పూలే జయంతిలో బీజేపీ రాష్ట్రకార్యవర్గసభ్యుడు రాజేశ్వర్‌రావు, అర్జునపల్లి సూర్యారావులతో బీజేపీ శ్రేణులు


బాలానగర్ రాజు కాలనీలో పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సీఐటీయూ నాయకులు, ఆశావర్కర్లు

పోక్సో కేసులో నిందితుడికి రిమాండ్

బాలానగర్, ఏప్రిల్ 11(ఆంధ్రజ్యోతి): 17 ఏళ్ల మైనర్‌తో అసభ్యంగా ప్రవర్తించమే కాకుండా కత్తితో బెదిరించిన ఓ యువకుడికి కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. బాలానగర్ పోలీస్‌స్టేషన్ పరిధి ఐడీపీఎల్ సుమిత్రానగర్‌లో నివాసముంటున్న మైనర్ ఈనెల 1న రాత్రి 9 గంటల సమయంలో తన స్నేహితురాలి ఇంటికెళ్లి తిరిగొస్తోంది. ఈ క్రమంలో బాలికను అడ్డగించి దురుసుగా అనుచితంగా ప్రవర్తించి, ఆపై కత్తితో దాసరి మనీష్‌కుమార్(26) అనే యువకుడు బెదిరించాడు. అతడి బారి నుంచి తప్పించుకొని డయల్ 100కు కాల్ చేసింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. పోక్సో యాక్టు కింద కేసు పెట్టి నిందితుడిని కోర్టులో హాజరు పరుచగా జడ్జి.. 14 రిమాండ్ విధించినట్లు ఉమెన్ ఎస్సై సరళ తెలిపారు.

చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఉస్మానియా హాస్పిటల్‌లో గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందారని కూకట్‌పల్లి పోలీసులు తెలిపారు. ఈనెల 9న మూసాపేట్ ప్రాంతంలో 45-50 సంవత్సరాలు గల వ్యక్తి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో వెంటనే ఉస్మానియాకు తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడని తెలిపారు.

అయ్యప్ప స్వామి ఆలయంలో పూజలు

ఖేల్‌కాలనీ,ఏప్రిల్11 (ఆంధ్రజ్యోతి) అయ్యప్పస్వామి జన్మనక్షత్రం సందర్భంగా భెల్ టౌన్‌షిప్‌లో నివసించే కేరళవాసులు కుటుంబాలతో కలిసి వేడుకను జరుపుకున్నారు. అయ్యప్పస్వామి దేవాలయంలో 'స్వామియే శరణం అయ్యప్ప' అంటూ భక్తుల శరణుఘోషల నడుమ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేరళ సాంప్రదాయ బద్ధంగా, పంచవాయిద్యాల నడుమ అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి హోమం, విశేష పంచామృతాభిషేకం, విశేష పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు జరిగాయి. ఆలయ ఆవరణలోగల శ్రీ గణపతి, సుబ్రహ్మణ, కుమారస్వామి ఆలయాల్లో అభిషేకాలను నిర్వహించి పూజలు చేశారు. సాయంత్రం స్థానిక భజనమండలి ఆధ్వర్యంలో ఆలపించిన అయ్యప్ప భక్తిగీతాలకు స్వాములు, భక్తులు శృతి కలిపారు.

నేడు ఆలయాల్లో హనుమాన్ విజయోత్సవాలు


రామాలయంలో గల ఆంజనేయస్వామి అంతరాలయం

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): చైత్ర పౌర్ణమిని హనుమాన్ విజయోత్సవంగా జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం. చైత్ర పౌర్ణమి నుండి వైశాఖ బహుళ దశమి వరకు 40 రోజుల పాటు హనుమాన్ మండల దీక్షను చేపడతారు. కాగా శనివారం పౌర్ణమి సందర్భంగా పలు ఆంజనేయ గుడుల్లో విజయోత్సవ పూజలు నిర్వహిస్తున్నారు. బీహెచ్‌ఈఎల్ టౌన్‌షిప్‌లోగల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో గల ఆంజనేయ స్వామి అంతరాలయం, ఎల్ఐజీకాలనీలో శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం, ఎంఐజీకాలనీలో గల శ్రీ దాసాంజనేయస్వామి ఆలయం, శ్రీ రామాలయాల్లో హనుమాన్ విజయోత్సవ పూజలు జరుగనున్నాయి. సామూహిక అర్చనలు, హనుమాన్ చాలీసా పఠనం, పారాయణం, విశేష పూజలు జరుగుతాయి.

బీఆర్ఎస్ 'చలో వరంగల్ గోడ ప్రచారం' ప్రారంభం



గోడపైరాస్తూ ప్రచారాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ కోఆర్డినేటర్ ఆదర్శ్‌రెడ్డి

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పటాన్‌చెరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ వి.ఆదర్శ్‌రెడ్డి గోడప్రచారం ప్రారంభించారు. పార్టీని స్థాపించి 24 ఏళ్ళు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున జనసమీకరణ చేస్తున్నారు. నియోజకవర్గంలో కరపత్రాలు, గోడ ప్రచారాన్ని ప్రారంభించి, సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారతీనగర్ డివిజన్ నాయకులు, నియోజకవర్గ పార్టీ ప్రతినిధులు పాల్గొన్నారు.

దంపతుల ప్రత్యేక పూజలు


పూజల్లో వడ్డెపల్లి రాజేశ్వరరావు, కుటుంబ సభ్యులు

హైదర్‌నగర్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): అయ్యప్పస్వామి జన్మ నక్షత్రం సందర్భంగా వివేకానందనగర్ కాలనీలో అయ్యప్పస్వామి దేవాలయం వడ్డెపల్లి రాజేశ్వరరావు, యామిని దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పస్వామికి సుప్రభాతసేవ, గణపతిహోమం, అనంతరం 108కలశాలతో అష్టోతర శత కలాషాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, మధ్యాహ్నం, అన్నప్రసాద వితరణ చేశారు.

భూగర్భ డ్రైనేజీ పనుల పరిశీలన


భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న భూగర్భ డ్రైనేజీ లైను నిర్మాణ పనులను కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో నివాసాలు పెరిగి డ్రైనేజీ వ్యవస్థ సరిపోకపోవడంతో నూతన డ్రైనేజీ లైను పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మారేళ్ల శ్రీనివాస్, జి.వి. రవి, పోశెట్టిగౌడ్, నాగేష్‌గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.


పూజల్లో పాల్గొన్న భక్తులు

ఘనంగా అయ్యప్ప స్వామి జన్మనక్షత్ర వేడుకలు

చందానగర్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ ఎన్‌క్లేవ్ జగద్రక్షక శ్రీధర్మశాస్త అయ్యప్ప ఆలయంలో అయ్యప్పస్వామి జన్మనక్షత్రం సందర్భాన్ని పురస్కరించుకొని ప్రసాదరావు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు స్వామివారికి పంచామృతాభిషేకాలు, అర్చనలతో భక్తులు విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సాయంత్రం అయ్యప్ప పడిపూజ ఆగమన శాస్త్రయుక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్పస్వాములు, భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

హనుమాన్ జయంతికి ఆలయాల ముస్తాబు


ముస్తాబు అయిన హుడాకాలనీ ఆంజనేయస్వామి ఆలయం

చందానగర్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): జయంతి వేడుకలకు చందానగర్ డివిజన్ పరిధిలోని పలు ఆంజనేయ స్వామి ఆలయాలు ముస్తాబయ్యాయి. వేడుకలను అంగరంగ వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయాల కమిటీలు కృషి చేస్తున్నాయి. గంగారం ఆంజనేయ స్వామి, వేమనరెడ్డికాలనీ రామాలయం, శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్ షిరిడీ సాయిబాబా, చందానగర్ వెంకటేశ్వరస్వామి, హుడాకాలనీ అభయాంజనేయస్వామి, తారానగర్ ఆంజనేయస్వామి ఆలయాలను ఇప్పటికే ముస్తాబు చేశారు. రంగుల పూత, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. పలు ఆలయాల కమిటీ ఆధ్వర్యంలో హనుమాన్ శోభయాత్ర నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

శాంతియుతంగా జరుపుకోవాలి

హనుమాన్ జయంతిని శాంతియుతంగా నిర్వహించుకోవాలి. అందుకోసం తగు బందోబస్తును ఏర్పాటు చేశాం. వేడుకల్లో అశాంతికి తావులేకుండా చర్యలు తీసుకున్నాం. హనుమాన్ ఆలయాల వద్ద బందోబస్తును ఏర్పాటు చేశాం. అల్లర్లకు తావులేకుండా వేడుకలను జరుపుకోవాలి. చట్టం తన పనిని తాను చేసుకుంటూ పోతుంది. - **సుంకరి విజయ్, చందానగర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్**

ఇంటింటా ఇంకుడు గుంతలు

గుల్‌మెహర్ కాలనీ వాసులు ఐదేళ్ల క్రితం తీసుకున్న నిర్ణయంతో నేడు మంచి ఫలితాలు


కాలనీలో ఓ ఇంటి ముందు ఏర్పాటు చేసుకున్న ఇంకుడు గుంత

గచ్చిబౌలి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): ఎవరో వస్తారనీ.. ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా.. అని ఓ సినీ గేయ రచయిత చెప్పినట్లు ఆ కాలనీ వాసులు ఎవరికోసమో ఎదురుచూడకుండా సమస్యను తమ కష్టంతో తామే పరిష్కరించుకుందామని వారంతా ఏకమై కదిలారు. అనుకున్నదే తడవుగా ఎవరి ఇంటి ముందు వారే ఇంకుడు గుంతలను తవ్వుకున్నారు. ఇలా కాలనీలోని ప్రతీ ఇంటి ముందు ఓ ఇంకుడు గుంత దర్శనమిస్తోంది. అందులోకి వర్షాకాలంలో వర్షపునీరు అందులోకి మళ్లించారు. నీరు అందులో ఇంకిపోయేలా చర్యలు చేపట్టారు. ఫలితం వర్షాకాలంలో వర్షపునీరు వృథాగా పోకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. దాదాపు ఐదేళ్ల క్రితం తవ్విన ఈ గుంతల వల్ల నేడు మంచి ఫలితాలు వస్తున్నాయంటున్నారు.. గుల్‌మెహర్ కాలనీ వాసులు.

- ఇలా ఇంటి ముందే కాకుండా కాలనీలోని పార్కులు, రోడ్లకు ఇరువైపులా, ఖాళీ ప్రదేశాల్లో కూడా సంక్షేమ సంఘం ఇంకుడు గుంతలను తవ్వడంతో నేడు కాలనీలో సుమారు 450 వరకు ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకున్నారు. తాము గుంతలు ఏర్పాటుచేసుకున్న సమయంలో సుమారు 300 నుంచి 400 అడుగుల వరకు బోరుబావులు తవ్వుకునే పరిస్థితి ఉండేది. ఇప్పుడు కూడా అదే పరిస్థితి కొనసాగుతోంది. శేరిలింగంపల్లిలో భూగర్భ జలాలు పూర్తిగా పడిపోయాయి. సుమారు రెండువేల అడుగులు బోరు వేస్తే కానీ చుక్క నీరు రాని పరిస్థితులు ఉన్నాయి. కానీ గుల్‌మోహర్ కాలనీలో మాత్రం అదే 400 అడుగులకు పుష్కలంగా నీరు వస్తుందని కాలనీ వాసులు అంటున్నారు.
- నీటిని పొదుపుగా వాడుకుంటూ ఇంకుడు గుంతలను తవ్వుకుంటే భవిష్యత్తులో కూడా నీటి సమస్య రాదని అంటున్నారు కాలనీ పెద్దలు. అలాగే తమ కాలనీలో పాటిస్తున్నాం.. నియోజకవర్గంలోని ప్రజలంతా పాటిస్తే అసలు నీటి సమస్యలే రావని వారు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాలనీవాసులు ముక్త కంఠంతో చెబుతున్నారు.

ఇంకుడు గుంతలను రిపేర్లు చేసుకుంటాం



ఇంకుడు గుంతలను ప్రతీ ఎండాకాలంలో రిపేర్లు చేసుకుంటాం. ఇంకుడు గుంతలలోని కంకర, ఇసుకను బయటికి తీసి మళ్లీ నింపుతాం. వర్షపు నీరు నేరుగా గుంతల్లోకి వెళ్లే విధంగా ముందే ఏర్పాటు చేసుకుంటే వర్షాకాలంలో నీరు నేరుగా గుంతలోకి పోయి ఇంకిపోతుంది. అందులో చెత్త చెదారంను తొలగించి వేస్తాం. ఇలా గుంతలను రిపేర్లు చేసుకుంటే మంచి ఫలితాలు ఉంటాయి.

- శేక్ ఖాసీమ్, గుల్‌మెహర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు

అందరి సహకారంతోనే కాలనీ అభివృద్ధి



అందరి సహకారంతో పార్కును అభివృద్ధి చేసుకుంటున్నాం. చక్కటి పర్యాటక కేంద్రంగా తయారు చేశాం. రక రకాల పక్షులు, కుందేళ్లు, బాతులు, ఆవులు, పార్కులో కనిపిస్తాయి. పార్కులోని ఓపెన్ జిమ్‌ను ఏర్పాటుచేసుకోవడం వల్ల వృద్ధులు మహిళలు కూడా జిమ్‌ను వాడుకుంటారు. కాలనీలో నీటి ఎద్దడి లేదు. అందుకు కారణం ఇంకుడు గుంతలనే చెబుతాము. అందరూ నీటి విషయంలో ఆలోచించి నిర్ణయంతీసుకుంటే భవిష్యత్తులో నీటి సమస్యలు ఉండవు. *- ఆనంద్ కుమార్, కాలనీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి*

ఆస్తిపన్ను వసూళ్లలో నాలుగో స్థానం



అవార్డు అందుకుంటున్న చందానగర్ సర్కిల్ డీసీ, అధికారులు

చందానగర్, ఏప్రిల్11 (ఆంధ్రజ్యోతి): ఆస్తిపన్ను వసూలులో 2024-25 ఆర్థిక సంవత్సరం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ సర్కిల్‌లలో చందానగర్ సర్కిల్ నాలుగోస్థానంలో నిలిచింది. బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అవార్డుల ప్రదానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ పి.మోహన్‌రెడ్డికి అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆస్తి పన్ను చెల్లించండి జీహెచ్ఎంసీకి సహాయపడండి అనే నినాదాన్ని ప్రజల్లో బలంగా తీసుకువెళ్లడంలో చందానగర్ సర్కిల్ అధికారులు విజయం సాధించారన్నారు. అందుకుగాను గ్రేటర్ పరిధిలోని 30 సర్కిల్‌లో చందానగర్ సర్కిల్‌కు 4వ స్థానం దక్కిందన్నారు. దీనిని ఆదర్శంగా తీసుకొని మిగిలిన సర్కిల్స్ లో ముందుకు వెళ్లాలన్నారు. డీసీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆస్తిపన్ను వసూలులో చందానగర్ సర్కిల్ రెవెన్యూ విభాగానికి సంబంధించిన అధికారులు, సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకోవడంతోనే అవార్డు వచ్చిందన్నారు. ఏప్రిల్‌లో ఎర్లీబర్డ్ పేరుతో కూడా ఆస్తిపన్నును 5శాతం రాయితీతో వసూలు చేయడానికి కృషి చేశామన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ విజయ్‌కుమార్, కృష్ణ, ట్యాక్స్ ఇన్‌స్పెకర్లు, బిల్లు కలెక్టర్లు ఉన్నారు.

ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- **జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం**


ఇంజనీరింగ్ విభాగం అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్‌లోని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కార్యాలయంలో శుక్రవారం శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అన్నివిభాగాల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారినుంచి వచ్చే ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. అందరూ సమన్వయంగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకెళ్లాలన్నారు. ప్రజా అవసరాల దృష్ట్యా కాలనీలో నెలకొన్న రోడ్ల సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా పరిగణలోకి తీసుకొని త్వరితగతిన పరిష్కారం అయ్యేలా కృషిచేయాలన్నారు. పనుల్లో వేగం పెంచాలని, పెండింగ్ పనులు పూర్తిచేయడంతో పాటు అవసరం ఉన్న చోట కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలన్నారు. అదేవిధంగా వర్షాకాలంలో వచ్చేలోపు అన్ని పనులు పూర్తిచేయాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, అవసరం ఉన్నచోట యుద్ధప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు చేపట్టాలని గాంధీ అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఇంజిరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ శంకర్‌నాయక్, ఈఈ జీకెడీ ప్రసాద్, ఈఈ ఇంద్రబాయి, డీఈ ఆనంద్, దుర్గప్రసాద్, విశాలక్ష్మి, ఏఈ ప్రశాంత్, ప్రతాప్, సంతోష్, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు చిన్నారుల అదృశ్యం


కేపీహెచ్‌బీలో అదృశ్యమైన చిన్నారులు

హైదర్‌నగర్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇద్దరు చిన్నారులు అదృశ్యమయ్యారు. కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. అనంతపురంకు చెందిన ఆనంద్‌నాయక్, భార్య చిట్టిబాయితో కలిసి బతుకు దెరువు కోసం నగరానికి వచ్చి కేపీహెచ్‌బీ కాలనీలో నివాసం ఉంటున్నారు. వీరి సంతానం గణేష్‌నాయక్(13), రాకేష్‌నాయక్(10) పాఠశాలలకు సెలవులు కావడంతో ఇంటివద్దే ఉంటున్నారు. గురువారం తమ ఇంటి సమీపంలోని గుడికివెళ్లిన గణేష్, రాకేష్ అక్కడ డబ్బులు దొంగిలించారు. దేవాలయం సిబ్బంది వారిని పట్టుకుని తల్లి చిట్టి బాయికి సమాచారం అందించారు. ఆమె అక్కడకు చేరుకుని పిల్లలను ఇంటికి తీసుకువెళ్లింది. అనంతరం ఆడుకోవడానికి బయటకు వెళ్లిన గణేష్, రాకేష్‌లు రాత్రి వరకు ఇంటికి రాలేదు. తల్లి చుట్టుపక్క పరిసర ప్రాంతాల్లో వెతికినా పిల్లల ఆచూకీ లభించకపోవడంతో కేపీహెచ్‌బీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

వాలీబాల్ చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

చందానగర్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): చందానగర్ పీజేఆర్ స్టేడియంలో మూడు రోజుల పాటు కొనసాగే 3ఏ సైడ్ వాలీబాల్ ఫెడరేషన్ ఇండియా కప్ చాంపియన్‌షిప్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. క్రీడాలు శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం పెంపొందిస్తాయని అన్నారు. ప్రస్తుత తరుణంలో ఆరోగ్యపరిరక్షణ కోసం ఏదో ఒక క్రీడా జీవితంలో భాగం కావాల్సిందేనని పేర్కొన్నారు. జాతీయ స్థాయి పోటీలకు చందానగర్ పీజేఆర్ స్టేడియం వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ, మహారాష్ట్ర, దయ్యాడామన్, గుజరాత్, పంజాబ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జమ్మూ అండ్ కాశ్మీర్, హర్యానా, చత్తీ్సగఢ్ రాష్ట్రాల నుంచి పోటీల్లో పురుషులు, స్త్రీలు సుమారు180మంది క్రీడాకారులు హాజరయ్యారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మూగల రఘునందన్ రెడ్డి, సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, హోప్‌ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌కుమార్, తెలంగాణ 3ఏ సైడ్ వాలీబాల్ ఫెడరేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): విద్యుత్‌లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం జేవీకాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 9.30నుంచి 10గంటల వరకు, కాజోజీ ఫీడర్ పరిధిలో 10నుంచి 10.30, ప్రశాంతిహిల్స్‌లో మధ్యాహ్నం 3నుంచి 3.30గంటల వరకు, పద్మశ్రీగార్డెన్ ఫీడర్ పరిధిలో 11నుంచి 11.30 గంటల వరకు యూనివర్సల్ ఫీడర్ పరిధిలో 10.30నుంచి 11గంటల వరకు, టెలికాంనగర్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4నుంచి 4.30వరకు, గోల్ఫ్‌వ్యూ ఫీడర్ పరిధిలో 11నుంచి 12గంటల వరకు, చర్చి ఫీడర్ పరిధిలో 11నుంచి 12గంటల వరకు ఖాజాగూడ ఫీడర్ పరిధిలో 9నుంచి 11గంటల వరకు, మీనాక్షి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు.


మహాత్మా జ్యోతిరావ్ పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఈడీ కెబి.రాజా


ఖేల్‌కాలనీలో పాల్గొన్న అధికారులు, కార్మికులు


వివేకానందనగర్ రిక్షాపుల్లర్స్ కాలనీలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ రోజాదేవి

పూలే సేవలు చిరస్మరణీయం

మహాత్మా జ్యోతిరావ్ పూలేకు నివాళులర్పించిన పలువురు నాయకులు

ఖేల్‌కాలనీ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మాజ్యోతిరావ్ పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని బీహెచ్ఈఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.భరణీధర్ రాజ్ అన్నారు. పూలే 198వ జయంతి సభను కాలనీలోగల ఓబీసీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహాలకు జీఎంలు, ఉన్నతాధికారులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అట్టడుగువర్గాల అభ్యున్నతికి పూలే ఎంతో కృషి చేశారన్నారు. రాజ్యాంగంలో వెనుకబడిన వర్గాలవారికోసం ప్రత్యేక చట్టాలను రూపొందించి, వారి హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి ఫలితాలను నేటితరం అనుభవిస్తోందన్నారు. భెల్ యాజమాన్యం కార్మిక సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. మనిషి.. మనిషిని బట్టి గౌరవించాలని, కులాలు, మతాలను బట్టికాదని నినదించిన మహామనిషి పూలే అన్నారు. సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడిగా ప్రజలచే పూజింపబడ్డ ఆయన నేటి తరాలకి ఆదర్శమని పేర్కొన్నారు. బాల్య వివాహం, వితంతువుల వివక్షతపై పోరాడిన మహనీయుడన్నారు. వారి జీవిత చరిత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. కార్యక్రమంలో పీఈ అండ్ ఎస్‌డీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రావు, మెడికల్ డైరెక్టర్ సంధ్యాకర్, జనరల్ మేనేజర్లు విజయ్‌భాస్కర్, ఓబీసీ అసోసియేషన్ లైజన్ అధికారి సురేష్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు రెహమాన్, ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్, ఓబీసీ అసోసియేషన్ అధ్యక్షుడు రాంరాజ్, కార్యదర్శి నాగమోహన్, కమిటీ సభ్యులు మాయబ్రహ్మం, గోపాల్, గోవర్దన్, ఆంజనేయులు, సంతోష్, తదితరులతో పాటు ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, సూపర్‌వైజర్స్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్‌ల అధ్యక్ష, కార్యదర్శులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.


వీవీనగర్ ఆర్‌పీ కాలనీలో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు వంశీరెడ్డి, నాయకులు

ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో...

హైదర్‌నగర్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసేవకుడైన మహాత్మా జ్యోతిరావ్ పూలే జయంతిని వివేకానందనగర్, హైదర్‌నగర్, ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో శుక్రవారం నిర్వహించారు. వివేకానందనగర్‌లో కార్పొరేటర్ రోజాదేవి, వీవీనగర్ ఆర్‌పీకాలనీలో డివిజన్ అధ్యక్షుడు డాక్టర్ వంశీరెడ్డి, బీజేపీ సీనియర్‌నాయకులు ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

చందానగర్‌లో...


చందానగర్‌లో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థులు

చందానగర్, ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేసిన సంఘసంస్కర్తలు పూలే దంపతులని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామియాదవ్ అన్నారు. చందానగర్‌లోని న్యూగుడ్స్ షిపర్డ్ ప్రత్యేక అవసరాల (మూగ, చెవిటి) స్కూల్‌లో జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామస్వామియాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్త్రీ విద్య కోసం పూలే దంపతులు ఎనలేని కృషి చేశారని అన్నారు. పూణేలో మొట్టమెదటి బాలిక పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. సాంఘిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆలోచించి వారిలో చైతన్యం కలిగించిన మహనీయుడు ఆయన అని కొనియాడారు. నేటి యువత వారి జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వెంకటేశ్వరరాజు, పాలెం శ్రీనివాస్, బాల్‌రాజు, జిల్లేల మల్లేష్, సుబ్బయ్య, చంద్రశేఖర్, విజయనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కొండాపూర్‌లో...

గచ్చిబౌలి, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): పూలే ఆశయాలను కొనసాగిద్దామని శేరిలింగంపల్లి సీపీఐ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. శుక్రవారం పూలే జయంతి ఉత్సవాన్ని కొండాపూర్‌లోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షులు సుధాకర్, నాయకులు గోపీ, కొండల్, శ్రీనివాసులు, సీనియర్ నాయకులు నరసమ్మ, దేవేందర్ యాదవ్, నారాయణ, ఏఐఎస్ఎఫ్ నాయకులు నితీష్, తదితరులు పాల్గొన్నారు.



వాల్వ్ నుంచి లీక్ అవుతున్న నీరు

తాగునీరు వృథా... ఎన్నాళ్లీ వ్యథ!

తాగు నీరు వృథా అవుతోంది. కుత్బుల్లాపూర్ డివిజన్ చింతల్ ప్రధాన రహదారి నుంచి కాకతీయనగర్ వెళ్లే రోడ్డులో ఈ దృశ్యం కనిపించింది. సన చికెన్ సెంటర్ వద్ద గల వాల్వ్ నుంచి నీటిని విడుదల చేసిన ప్రతిసారీ లీకవుతోంది. మరమ్మతులు చేపట్టాలని, వృథా నివారించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.
కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) :



లబ్ధిదారులకు ఎల్ఓసీ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

సీఎం సహాయ నిధి ఓ వరం

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : సీఎం సహాయ నిధి ఒక వరమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. రంగారెడ్డినగర్ డివిజన్‌కు చెందిన మరియమ్మ, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఇందిరానగర్‌కు చెందిన బౌరమ్మలకు మంజూరైన సీఎం సహాయనిధి ఎల్ఓసీ పత్రాలను ఒక్కొక్కరికి రూ. 2 లక్షలు చొప్పున అందజేశారు. తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఈ కార్యక్రమం జరిగింది. నిజాంపేట్ కార్పొరేషన్ నాయకులు రంగరాయ ప్రసాద్, మాజీ కో-ఆప్షన్ సభ్యులు సలీమ్, సాయికుమార్‌లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చింతల నాగరాజు

కార్మికుల హక్కుల కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాటం

జీడిమెట్ల,ఏప్రిల్11(ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కుల కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాడుతుందని ఆసంఘం రాష్ట్ర కార్మిక నాయకుడు చింతల నాగరాజు అన్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని సాయినార్ లెబొరేటరీ కంపెనీ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం జీడిమెట్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ యాజమాన్యంతో కార్మికులకు రావాల్సిన వేతన ఒప్పందంపై చర్చించారు. కార్మికులకు 20 వేల రూపాయలు తగ్గకుండా వేతన ఒప్పందం చేస్తామన్నారు. కంపెనీ యాజమాన్యం కూడా అందుకు సహకరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల పక్షపాతి అని అన్నారు. సర్కారు పథకాలను వారు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎం.ఎస్.రాజు, జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, వాసునాయుడు, శేఖర్, జాయింట్ సెక్రటరీలు నిరంజన్, రాంబాబు, జి.రాఘవేంద్రరాజు పాల్గొన్నారు.



అయ్యప్ప పూజల్లో ప్రతాప్

ఆలయాల్లో మానసిక ప్రశాంతత

పేట్‌బషీరాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : ఆలయాల వల్ల మానసిక ప్రశాంతత లభిస్తోందని రంగారెడ్డి డీసీసీ మాజీ అధ్యక్షుడు కేఎం ప్రతాప్ తెలిపారు. కుత్బుల్లాపూర్‌లోని మూడు గుళ్ల దేవాలయంలో ధర్మశాస్త్ర అన్నప్రసాద సేవా సమితి వారు ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గోపాల్‌రెడ్డి, కృష్ణ, చంద్రారెడ్డి, జయపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి మృతి

జీడిమెట్ల, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : గాయపడిన గుర్తు తెలియని వ్యక్తి ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగద్గిరిగుట్ట డివిజన్ అంజయ్యనగర్‌లో ఈ నెల 9న 30 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని వ్యక్తి అప్పటికే కల్లు తాగాడు.. అయితే రోడ్డు నంబరు 5లోని ఓ ఇంట్లోకి వెళ్లి తిరిగొస్తుండగా మెట్లపై నుంచి జారి కింద పడటంతో గాయపడ్డాడు. గమనించిన స్థానికులు జగద్గిరిగుట్ట పోలీసులకు సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకొని 108లో గాంధీ ఆస్పత్రిలో చేర్పించారు. అప్పటి నుంచి ఇక్కడే చికిత్స పొందుతున్నాడు. శుక్రవారం పరిస్థితి విషమించి అతను మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



మాజీ కౌన్సిలర్లను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో తమ వార్డుల్లో చేసిన పనులను గుర్తు చేశారు. పార్టీ కార్యక్రమాలు ప్రజల్లోకి వెళ్లాలంటే ప్రతీవార్డులో సమావేశాలను నిర్వహిస్తూ సంక్షేమ పథకాలు ప్రజలకుఅందేలా చూడాలని వివరించారు. కాంగ్రెస్ కొంపల్లి అధ్యక్షుడు బి.ప్రశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సమ్మేళనంలో మాజీ కౌన్సిలర్లు శ్రీవిద్య ప్రశాంత్‌గౌడ్, సరితశివకుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ జెమ్మి దేవేందర్, ఉప సర్పంచ్ గోపాల్‌రెడ్డి, ఉపెందర్‌రెడ్డి, ఇబ్రహీం పాల్గొన్నారు.

భూగర్భ విద్యుత్ వ్యవస్థకు శ్రీకారం

- కుత్బుల్లాపూర్ సబ్ డివిజన్ పరిధిలో సబ్ స్టేషన్ నుంచి వెంకటేశ్వరనగర్ నాలా వరకు లైన్
- సరఫరాలో అంతరాయం నివారణే లక్ష్యం
- ప్రమాదాల నివారణకు చక్కటి మార్గమంటున్న అధికారులు
- మరికొన్ని కాలనీల్లోనూ చేపట్టేందుకు ప్రతిపాదనలు



కుత్బుల్లాపూర్‌లోని సబ్ స్టేషన్



ప్రమాదాలను గుర్తించే మెగ్గర్ వాహనం



కుత్బుల్లాపూర్ సబ్ స్టేషన్ నుంచి వెంకటేశ్వరనగర్ నాలా వరకు వేసిన భూగర్భ విద్యుత్ లైన్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): మారుతున్న కాలానుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకోవాలనేది నానుడి. అందులో భాగంగా భూగర్భ డ్రైనేజీలాగే భూగర్భ విద్యుత్ వ్యవస్థకు శ్రీకారం చుట్టారు అధికారులు. ప్రస్తుతం సబ్ స్టేషన్‌ల నుంచి ప్రధాన రహదారుల పక్కన స్తంభాల ఏర్పాటు.. తీగలు అమర్చడం కష్టతరంగా మారింది. గాలి దుమారాల సమయంలో చెట్ల కొమ్మలు విరిగి తీగలపై తెగిపడుతున్నాయి. అప్పుడప్పుడు వాహనాలు అదుపు తప్పి స్తంభాలను ఢీకొంటున్నాయి. ఆపై విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది. ఈ తరహా సమస్యలు తలెత్తకుండా కుత్బుల్లాపూర్ సబ్ డివిజన్ విద్యుత్ అధికారులు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తాలోని సబ్ స్టేషన్ నుంచి కొత్త ఫీడర్ ఏర్పాటు చేయనున్న చెరుకుపల్లి ప్రతాప్‌రెడ్డి కాలనీ, వెంకన్నహిల్స్‌లకు కిలో మీటర్ మేర భూమిలో విద్యుత్ తీగలను ఏర్పాటు చేశారు. సబ్ స్టేషన్ నుంచి వెంకటేశ్వరనగర్ నాలా వరకు పనులు చేపట్టారు. సుమారు రూ.45 లక్షల వరకు ఖర్చయినట్లు అధికారులు తెలుపుతున్నారు.

ప్రమాదాలకు చెక్..

మనం చాలా ప్రాంతాల్లో అంతర్గత రహదారులు, ప్రధాన రోడ్ల పక్కన గల విద్యుత్ స్తంభాలను వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతుండటం మనందరికీ తెలిసిన విషయమే. అయితే భూగర్భ విద్యుత్ తీగల ఏర్పాటు వల్ల ఈ ప్రమాదాలు జరగవని అధికారులు చెబుతున్నారు. అదే విధంగా ప్రధాన కూడళ్లలో రోడ్డు పక్కన స్తంభాలు ఉండడం వల్ల ట్రాఫిక్ సమస్యలూ వస్తుంటాయి. ఈ కొత్త భూగర్భ లైన్‌ల వల్ల ఈ సమస్య కూడా తీరనుంది.

మరో ప్రతిపాదనలు..

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని కాకతీయనగర్, మల్లికార్జుననగర్, వాణినగర్ తదితర పరిసర కాలనీలలో ఇటీవల ఎక్కువ ఇళ్ల నిర్మాణాలు జరిగాయి. ప్రస్తుతం కాకతీయనగర్‌లో కొత్త ఫీడర్ ఏర్పాటు చేయనున్నారు. అయితే అంతర్గత రహదారులు ఇరుకుగా ఉండడంతో కొత్త స్తంభాల ఏర్పాటు కష్టతరమైంది. దీంతో హిందుస్థాన్ మెషీన్ టూల్స్ (హెచ్ఎంటీ) సబ్ స్టేషన్ నుంచి కాకతీయ నగర్ వరకు అంటే 1.5 కిలోమీటర్ దూరం భూగర్భ విద్యుత్ లైన్‌ల ఏర్పాటుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ విషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపారు.

ప్రమాదం జరగకుండా అలర్ట్



స్తంభాలకు ఉండే తీగల వల్ల నిత్యం ప్రమాదాలు జరగడం, వాటిని పరిష్కరించడం జరుగుతుంది. అయితే భూగర్భంలో ఉన్న తీగల వల్ల ఎలాంటి ప్రమాదం జరగదు. ఒకవేళ వేసిన భూగర్భ లైన్‌లో తీగల డ్యామేజ్ జరిగితే వెంటనే సబ్ స్టేషన్ నుంచి ఎంత దూరంలో తీగలు ధ్వంసమయ్యాయో తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన మెగ్గర్‌కు శబ్దంతో కూడిన సిగ్నల్ వస్తుంది. అప్పుడు అక్కడికి వెళ్లి తక్షణమే పరిష్కరిస్తారు.

శ్రీకాంత్, విద్యుత్ ఏడీఈ, కుత్బుల్లాపూర్ సబ్ డివిజన్

మెరుగైన సేవలు

భూగర్భంలో విద్యుత్ లైన్‌ల వల్ల ప్రమాదాల నివారించొచ్చు. ఇరుకైన రోడ్లలో స్తంభాలను ఏర్పాటు చేయడం వల్ల కలిగే ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టవచ్చు. మెరుగైన సేవలను అందించేందుకు ఉన్నతాధికారుల సూచన మేరకు ఈ పనులు చేయిస్తున్నాం. అవసరమైన మరికొన్ని ప్రాంతాల్లోనూ భూగర్భ లైన్‌లను వేసేందుకు కృషి చేస్తున్నాం.

శ్రీకాంత్, కుత్బుల్లాపూర్ సబ్ డివిజన్ ఏడీఈ



గ్రేటర్ కమిషనర్ ఇలంబరిది నుంచి అవార్డు అందుకుంటున్న కుత్బుల్లాపూర్ డీసీ నర్సింహ

కుత్బుల్లాపూర్ సర్కిల్‌కు అవార్డు

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను ఆస్తి పన్ను వసూళ్లలో కుత్బుల్లాపూర్ సర్కిల్ అధికారులు ప్రతిభ కనబరిచారు. ఈ ఏడాది రూ.54 కోట్లు పన్ను వసూలు చేయాలని ఉన్నతాధికారులు టార్గెట్‌గా విధించగా అనుకున్న దాని కంటే రూ.57 కోట్లు (రూ.3 కోట్లు ఎక్కువ) వసూలు చేశారు. శుక్రవారం గ్రేటర్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ ఇలంబరిది చేతులమీదుగా కుత్బుల్లాపూర్ సర్కిల్‌కు అవార్డు ఇవ్వగా ఉప కమిషనర్ నర్సింహ అందుకున్నారు.

దేవాలయంలో సోలార్ ఫెన్సింగ్

పేట్ బషీరాబాద్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి): రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ శ్రీరామలింగేశ్వర ఆంజనేయ దేవస్థానంలో శుక్రవారం ప్రహరీపై సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డా.ఎస్.మల్లారెడ్డి, సీనియర్ నాయకుడు మాధవరం కాంతారావు శుక్రవారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవులు వారిని సన్మానించారు. కార్యక్రమంలో కాలనీ వాసులు నందనం దివాకర్, రంగా శ్రీనివాస్‌గౌడ్, లక్ష్మీనాథ్, తదితరులు పాల్గొన్నారు.



ఫెన్సింగ్ ప్రారంభోత్సవంలో మల్లారెడ్డి, కాంతారావు తదితరులు



నిజాంపేట్ 1వ డివిజన్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ర్యాలీ

కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ

నిజాంపేట్, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్‌లో బాచుపల్లి 1వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ర్యాలీ శుక్రవారం 8వ రోజుకు చేరింది. జైబాపూ జైభీమ్ జై సంవిధాన్‌లో భాగంగా కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఎంసీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డిల ఆధ్వర్యంలో డివిజన్‌లోని ప్రతీవీధిలో తిరుగుతూ, ప్రతీఇంటిలోని ప్రజలను కలిసి మన దేశం, మన రాజ్యాంగం గొప్పతనాన్ని తెలుపుతున్నారు. ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడారు. ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతీఒక్కరు తమ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొలన్ వీరేందర్‌రెడ్డి, దివాకర్, రఫియా బేగం, ఇందిరా, రాజిరెడ్డి, వీరబాబు, మురళీ కృష్ణ, ఏనుగుల మధుసూదన్‌రెడ్డి, నర్సింహులు, శ్రీను, అరవింద్ నాయుడు, కాంగ్రెస్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పాదయాత్రలో కూన శ్రీశైలంగౌడ్

కుత్బుల్లాపూర్‌లో కుంటుపడిన అభివృద్ధి

గత పాలకుల నిర్లక్ష్యమే కారణం : మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్

గాజులరామారం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : గత పాలకుల నిర్లక్ష్యం వల్ల కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం డివిజన్ ఓక్షిత్ హిల్ వ్యూ కాలనీలో స్థానికులతో కలిసి ఆయన శుక్రవారం పాదయాత్ర చేశారు. అనంతరం కాలనీలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరారు. దీనిపై స్పందించిన ఆయన.. ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతానని హామీనిచ్చారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, నరేష్‌రెడ్డి, కృష్ణాగౌడ్, సురేందర్, రామానాయుడు, శ్రీధర్, విజయ్‌కుమార్, సాగర్, మహిళలు పాల్గొన్నారు.



కొంపల్లిలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, గిరివర్ధన్‌రెడ్డి, రాజిరెడ్డి, సతీష్ సాగర్



రంగారెడ్డినగర్‌లో బీజేపీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఓబీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ తదితరులు



చింతల్ డివిజన్ ఎన్ఎల్‌బీనగర్‌లో పాల్గొన్న రాజేష్‌చారి, సదానంద్, యాదిలాల్, మణి, శ్రీనివాస్, విజయశేఖర్, సంతోష్



పూలేకు నివాళులర్పిస్తున్న సీపీఎం నేతలు లక్ష్మణ్ తదితరులు



బాచుపల్లిలో విద్యార్థులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమం



సూరారంలో డా.బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రావు భవన్‌లో..



జీడిమెట్ల : జ్యోతిరావు జయంతిలో ఎమ్మెల్యే వివేకానంద్, నాయకులు, కార్యకర్తలు

జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడు

కుత్బుల్లాపూర్ జోన్‌బృందం, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి) : సామాజిక రుగ్మతలను రూపు మాపడానికి జ్యోతిబా పూలే చేసిన పోరాటం చిరస్మరణీయమని వక్తలు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీలు, కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలోని పలు ప్రాంతాలలో శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే జయం నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి అఖిలపక్ష నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే ఆధునిక భారతీయ నవయువ వైతాళికుడని కొనియాడారు. అలాగే బాచుపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయంలో పూలేపై సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

హక్కుల కోసం పోరాడిన ధీశాలి పూలే

జీడిమెట్ల : సమాజంలోని ప్రతీ ఒక్కరికి విద్య, మౌలిక హక్కులు కల్పించాలని పోరాడిన గొప్ప సామాజిక వేత్త పూలే అని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ అన్నారు. ఆయన జయంతి సందర్భంగా సుభాష్‌నగర్ డివిజన్ బస్‌డిపో వద్ద ఉన్న జ్యోతిరావు విగ్రహానికి పూలమాలలు వేశారు. అణగారిన వర్గాలపై కొనసాగుతున్న వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సామాజిక వేత్త పూలే అని అన్నారు.